17వ
నేటి దినపత్రిక సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,4 ఫిబ్రవరి 2024

కనుల పండుగగా వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం

పట్టువస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎంకొట్టు దంపతులు

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ : తాడేపల్లిగూడెంలో శనివారం రాత్రి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా జరిగింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సారధ్యంలో దేవదాయధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ధార్మిక పరిషత్తు నిర్వహణలో స్థానిక బలుసులమ్మ గుడి వద్ద జరుగుతున్నధర్మప్రచార మహోత్సవంలో భాగంగా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. అంతకు ముందు స్థానిక ఆర్టిసి బస్సు కాంప్లెక్స్ సమీపం నుంచి మెయిన్ రోడ్డు మీదగా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఊరేగింపుగా బలుసులమ్మ గుడి వద్దకు తీసుకువచ్చారు. వాడపల్లి దేవస్థానం నుంచి వచ్చిన వేద పండితులు, అర్చక స్వాములు తాడేపల్లిగూడెంలోనూ శ్రీవారి కల్యాణం నిర్వహించారు. సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, వాడపల్లి దేవస్థానం చైర్మన్ రమేష్ రాజు, ఈవో సత్యనారాయణ రాజు, బలుసులమ్మ గుడి దేవస్థానం చైర్మన్ కొట్టు అంజిబాబు, నిర్వాహకులు వట్టిప్రోలు రాము, గార్లపాటి వీరకుమార్, పెదప్రోలు భాస్కరాచార్యులు, అప్పన రమేష్,నున్న శ్రీరంగనాయకులు ఖండవల్లి వెంకటేశ్వరరావు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఇద్దరు ఎస్కార్ట్ పోలీసుల సస్పెన్షన్

ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు 3టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో దొంగలు తప్పించుకొని పారిపోవడానికి కారణమైన ఇద్దరు పోలీసులను జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి సస్పెండ్ చేశారు. ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను పిటి వారెంట్‌పై ఏలూరు జిల్లా జైలు నుంచి అదుపులో తీసుకొని వారి ఇద్దరినీ అరెస్ట్ చేసినట్లు, ఇద్దరు ముద్దాయిలకు పోలీసుల ఎస్కార్ట్‌లో అలసత్వం ప్రదర్శించడం వలన ముద్దాయిలు పరారైన విషయముపై ఏలూరు జిల్లా ఎస్పీ సదరు ఎస్కార్ట్ పోలీస్‌లను సస్పెన్షన్‌నకు ఉత్తర్వులు ఇచ్చారు.

మరో చారిత్రక విజయాన్ని అందుకునేందుకు సిద్ధమా?

- దెందులూరు సిద్ధం సభలో కార్యకర్తలనుద్దేశించి మాట్లాడిన వైయస్ఆర్‌సీపీ అధినేత, సీఎం జగన్
- తోడేళ్లన్నీ ఏకమవుతున్నా నా బలం,బలగం మీరే!
- సచివాలయాలు ఉండాలన్నా, పెన్షన్లు పెంచాలన్నా మన ప్రభుత్వం మళ్ళీ రావాలని చెప్పండి

ఏలూరు,సూర్యబ్యూరో:రామాయణం, మహాభారతంలో ఉన్న విలన్లు అందరూచంద్రబాబు,ఎల్లో మీడియా, దత్తపుత్రుడు రూపంలో ఇక్కడే ఉన్నారు.ఇంతమంది తోడేళ్ల మధ్యన వైయస్ జగన్ ఒంటరిగానే కనిపిస్తాడు.. కానీ నిజం ఏంటంటే..కోట్ల మంది హృదయాల్లో వైయస్ జగన్ ఉన్నాడు.. ఇక్కడ కనిపిస్తున్న జనమే నిజం ప్రజలు నా స్టార్ క్యాంపెయినర్లు.. పేదలకు అండగా నిలిచేందుకు 57 నెలల్లో 124 సార్లు బటన్ నొక్కాను .. ఈసారి మీరు నా కోసం ఒక్కసారి 2 బటన్‌లు నొక్కండి అని ఇంటింటికి వెళ్లి చెప్పాలని కార్యకర్తలకు సీఎం జగన్ దిశానిర్దేశం చేశారు.ప్యాకేజీ కోసం రా..కదలిరా అంటూ బాబు..దత్తపుత్రుడినిపిలుస్తున్నాడు.. చంద్ర బాబు అండ్‌కోపై యుద్ధానికి నేను సిద్ధం.. మీరు సిద్ధమా అని అడిగారు.మరోచారిత్రకవిజయాన్ని అందుకునేందు కు నేను సిద్ధం.. మీరంతా సిద్ధమా అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఇంటింటి చరితను.. పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగామార్చేపరిపాలన అందిం చేందుకు.. మన పార్టీని మరోసారి గెలిపించుకునేందుకు మరోసారి మీరంతా సిద్ధమేనా? అని సీఎం వైయస్ జగన్ కేడర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. పేదల భవిష్యత్తులను, పేదల్ని కాటేసే యెల్లో వైరస్ మీద.. కనిపిస్తున్న కరోనాలాంటిఆదుష్టచతుష్టయంపై సంగ్రా మానికి ప్రతీ ఒక్కరూ సిద్ధమేనా? అని సీఎం వైయస్ జగన్ పిలుపునిచ్చారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, యెల్లో మీడియా వీళ్లంతా ఏకం అయ్యి నామీద యుద్ధానికి దిగారు. రామాయణం,మహాభారతంలో ఉన్న విలన్లు చంద్రబాబు అండ్‌కోరూపంలో ఉన్నారు. వాళ్లు..ఆతోడేళ్ల మంద వైపు నుంచి చూస్తేఈసీన్‌చూస్తుంటే వైయస్‌జగన్ ఒంటరి వాళ్లలా కనిపిస్తాడు. కానీ, నిజం ఏంటంటే.. ఇక్కడ వైయస్ జగన్ ఏనాడూ ఒంటరి కాదు. వారికి ఉన్న సైన్యంవారి పొత్తులుఅయితే..వారియెల్లో పత్రిక లైతే.. వారి యెల్లో టీవీలు అయితే.. నాకున్న తోడు, నా ధైర్యం, నా బలం.. పైనున్న దేవుడు.. ఈ ప్రజలు అని సీఎం వైయస్ జగన్ భావోద్వేగంగా పేర్కొన్నారు. శనివారం ఏలూరు జిల్లా దెందులూరులో వైయస్ఆర్‌సీపీ నిర్వహించిన సిద్ధం ఎన్నికల శంఖారావం సభలో ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లోని 50 నియోజకవర్గాల నుంచి తరలి వచ్చిన పార్టీ కేడర్‌ను ఉద్దేశించి సీఎం వైయస్ జగన్ ప్రసంగించారు.

సిద్ధమా..!సిద్ధమా..!
మరో చరిత్రక విజయాన్ని
అందుకునేందుకు మీరంత సిద్ధమా

ఇంటింటి చరిత్రను పేదింటి భవిష్యత్తును, మర్చే పరిపాలన అందించేందుకు, మన పార్టీని మరోసారి గెలిపించుకునేందుకు మీరంతా సిద్ధమా..పేదలను కాటేసే ఎల్లోవైరస్ మీద యుద్ధానికి, మహాసంగ్రామానికి నా కుటుంబసభ్యులైన నాఅక్కచెల్లెమ్మలు,నా సోదరులు, నా అవ్వతాతా... మీరంత సిద్ధమా అన్నారు.

వారి వైపు నుంచి ఈ సీన్ చూస్తే జగన్ ఒంటరి వాడుగా కనిపిస్తాడు..నిజమేమిటి అంటే ఇక్కడ కనిపిస్తున్న ప్రజా సముద్రమే నిజం.. ఇది అసలైన సీన్.. ఇన్ని కొట్ల మంది హృయాల్లో మీ జగన్‌కి స్థానిమివ్వటం నిజం.. జగన్ ఏనాడు ఒంటరి కాదు.వారికి ఉన్న సైన్యం వారి పొత్తులు అయితే..వారి ఎల్లో పత్రికలు అయితే, వారి ఎల్లో టీవీలైతే..నాకున్న తోడు ఏంటో తెలుసా? నా తోడు ..నా ధైర్యం..నా బలం..పైనున్న దేవుడు,మీగుండెల్లో పెట్టు కున్న మీరంతా నాబలం.ఇదినాయకుడిపై ఉన్న నమ్మకం నుంచి పుట్టిన సైన్యం.

చంద్రబాబు దుష్ట సైన్యాన్ని, వారి కుట్రలు, కుతంత్రాలను చీల్చి చెండాడటానికి మన సైన్యం, మన కేడర్, నా కుటుంబ సభ్యులంతా కూడా సిద్ధమేనా?

మనకు ప్రతిపక్షానికి మధ్యఉన్నతేడాను ప్రతి కుటుంబాని కి మనం చేసిన మంచిని వివరించేందుకు ఈ రోజు గోదారి సీమలో నిలబడ్డాను. ఇంటింటా మనం చేసిన అభివృద్ధి, గ్రామ గ్రామాన మనం తెచ్చిన వ్యవస్థ..చరిత్ర లో ఎప్పుడూజరగనిసామాజిక న్యాయం.. వీటన్నింటికి మనందరి ప్రభుత్వమే కేరాఫ్ అడ్రస్..ప్రతి కార్యకర్త కాలర్ ఎగిరేసి చెప్పుకునేలా తిరుగులేని ఆత్మవిశ్వాసంతో 175కు175ఎమ్మెల్యేస్థానాలు,25ఎంపీ స్థానాలు గెలి చేందుకువివరించేందుకుఇక్కడికిమీవాడిగా వచ్చాను.

చంద్రబాబు ఏం చేశాడో ప్రతి ఇంట్లో అడగండి

ప్రతి ఇంటికి వెళ్లి మనం చేసిన మంచిని పంచుకోండి. ప్రతి ఇంటికి వెళ్లి అడగండి..1995లో చంద్రబాబు సీఎం అయ్యాడు.14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేశారు. మీ ఇంటికిగానీ, మీ ఊరికి గానీ, మీ సామాజిక వర్గానికి గానీ, మీ కుటుంబ భవిష్యత్‌కు ఏమీ చేశాడని ప్రతి ఇంట్లో అడగండి. అదే పేద కుటుంబాన్ని అడగండి గత పదేళ్లుగా వారి బ్యాంకుఖాతావివరాలు వారినే చూడమని అడగండి. చంద్రబాబు ఐదేళ్లు, మీ బిడ్డ జగన్ పాలనలో ఐదేళ్లు..మొత్తం పదేళ్ల బ్యాంకు ఖాతాల వివరాలను గమనించమని కోరండి.

రాబోయే ఎన్నికలకు మీరంత సిద్ధమా..!మరో మూడు నెలల్లో ఇంతకు మించిన ఉత్సాహంతో మన ప్రభుత్వం కోలువుతీరనుంది అని సీఎం జగన్ తన ప్రసంగాన్ని ముగించారు.ఈ బహిరంగసభలోఉభయగోదావరిజిల్లాల కోఆర్డినేటర్, ఎంపీ మిథున్ రెడ్డి, మంత్రులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు,ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్, మంత్రి తానేటి వనిత, ఇన్చార్జ్ మంత్రి పినిపే విశ్వరూప్, డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, ఎంపీ మార్గాని భరత్ శాసనసభ్యులు ఆళ్ల నాని, కొఠారు అబ్బయ్య చౌదరి,తెల్లం బాలరాజు, పుప్పాల వాసు బాబు, గ్రంధి శ్రీనివాస్, పేర్ని నాని, శ్రీ రంగనాథరాజు, తలారి వెంకట్రావు, ముదునూరి ప్రసాదరాజు, దూలం నాగేశ్వరరావు, మేకా ప్రతాప్ అప్పారావు, జి శ్రీనివాస్ నాయుడు, ఎమ్మెల్సీలు జయ మంగళ వెంకటరమణ, కవురు శ్రీనివాస్ జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, తదితర ఉభయగోదావరి,కృష్ణా జిల్లాలఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు పాల్గొన్నారు.

8 వరకు ఆసరా సంబరాలు

మాజీ మంత్రి శ్రీ రంగనాథరాజు

పోడూరు,మేజర్‌న్యూస్ : ఈనెల 8వ తేదీ వరకు ఆసరా సంబరాలు నిర్వహించడం జరుగుతుందనీ మాజీ మంత్రి జిల్లా అధ్యక్షులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు అన్నారు. పోడూరు మండలం తూర్పుపాలెం క్యాంపు మైదానంలో అయిదవ రోజు మనసారా ఆసరా సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి సుమారు12వేల మంది డ్వాక్రా మహిళలు కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు.చంటి పిల్లలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాలు సదుపాయం కూడాఏర్పాటుచేశారు,ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర హౌసింగ్ కార్పొ రేషన్ చైర్మన్, ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలరెడ్డి,ఈకార్యక్రమాన్ని ప్రారంభిం చారు.అనంతరం ఎమ్మెల్యేరంగనాథరాజు మాట్లాడు తూ రాష్ట్రంలోని మహిళల జీవన స్థితిగతులు మార్చేందుకు వారి ఆరోగ్య సంరక్షణ వారి పిల్లల విద్యకోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టినకార్యక్రమాలు వివరించడం జరుగుతుం దనీ ,ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా విచ్చేసి ఎంతో ఆనంద వ్యక్తం చేస్తున్నారన్నారు ప్రతి ఒక్క మహిళా నాతోబుట్టువులా భావించి వారికి భోజన సదుపాయం చీరె పంపిణీ చెయ్యడం జరుగుతుందని ఆయన అన్నారు, ప్రతి పక్ష పార్టీలు బెదిరించి బలవంతంగా తీసుకొస్తున్నారు అని దుష్పచారం చేస్తున్నారు అని ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం, మిగిలిన చోట్ల మండల స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, అలాగే డ్వాక్రా గ్రూపుల్లో ఉన్న మహిళలకేకాకుండా లేని వాళ్ళకుభోజనం సదు పాయం ఏర్పాటుచేసి చీర ఇవ్వడంజరుగుతుందనీ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తున్న ప్రతి ఒక్కమహిళలుపేరు పేరున ధన్యవాదాలు అని అన్నారు.

త్వరలోనే జగన్ ప్రభుత్వం అంతం

మాజీ మంత్రి పితాని సత్యనారాయణ

పెనుగొండ, మేజర్ న్యూస్:ప్రభుత్వంపై ధిక్కారస్వరం వినిపిస్తే అప్రజాస్వామికంగా పోలీసు జులుంతో భయపెట్టే పరిస్థితి నుండిప్రజలు ఎదురుతిరిగే పరిస్థితి ఏర్పడిందని ఇది త్వరలో జగన్ ప్రభుత్వం అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయనటానికి సంకేతాలని మాజీ మంత్రి ,టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం ఉదయం పెనుగొండలోని చెరుకువాడలో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధం సభకు ముఖ్యమంత్రి వస్తున్నారని,జన సమీకరణకు విద్యా సంస్థలను, వ్యాపార సంస్థలను మూసివేసి విద్యార్థుల పరీక్షలను వాయిదా వేసి అధికార దుర్వినియోగానికి జగన్ సర్కార్ పాల్పడు తుందని ధ్వజమెత్తారు.అధికార పార్టీ ఎమ్మెల్యే ఎన్నికలు వస్తే చాలు చీరలు పెట్టడం, భోజనాలు పెట్టడం తప్ప నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది శూన్యంఅని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ సాధికార కమిటీ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్సీ మల్లుల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు ఛాంబర్ అధ్యక్షులు పిల్లి సత్తిరాజు, మాజీ జెడ్పిటిసి రొంగల రవికుమార్, సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి ,మండా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలును సందర్శించిన న్యాయమూర్తి

నర్సాపురం,మేజర్‌న్యూస్: రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు శనివారం స్థానిక సబ్ జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ,సీనియర్ సివిల్ జడ్జి కె.రత్న ప్రసాద్ సందర్శించి మైనర్ ముద్దాయిలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మైనారిటీ క్లెయిమ్ చేసుకునే వారు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ముద్దాయిలకు అందుతున్న భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆర్థికస్తోమత లేని ముద్దాయిలు ఉచిత న్యాయ సహాయాన్ని ఉపయోగించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది సూరిబాబు, ఉచిత న్యాయవాదులు కె.శిరీష,బి శ్రీహరి,పాలకొల్లు ఉచిత న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు డి.వరలక్ష్మి, కె.మురళి, జైలు సూపరిం టెండెంట్ టీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సరైన నాయకుడికి ఓటు వేయండి

జనసేన పల్లెపోరులో బొలిశెట్టి



తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో రెండోవ రోజు జనసేన పల్లెపోరు గ్రామ ప్రజల సహకారంతో ఘనంగా ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మీ ఓటు హక్కును వినియోగించుకొని సరైన నాయకుడునిఎంచుకునేబాధ్యతమీ చేతుల్లోనే ఉంటుందని ఈ ఐదు సంవత్సరాలలో మీరు ఎన్నుకున్న వైసీపీ నాయకుడు మంత్రి పదవిలో ఉండి సొంత నియోజకవర్గానికి కనీస నిధులు తెచ్చుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని, గ్రామాల్లో పట్టణాల్లో రోడ్ల దుస్థితిచూస్తేమీకే అర్థమవుతుందని రాబోయేరోజుల్లో రాష్ట్రంలోజనసేనటిడిపి పొత్తుల్లో ప్రభుత్వం ఏర్పడుతుందని తాడేపల్లిగూడెంలో జరుగు తున్న అవినీతిపైసిబిఐఎంక్వైరీ చేయిస్తానని కడియద్ద గ్రామప్రజలకుజనసేనపార్టీ అండదండ లు ఉంటాయని గ్రామ అభివృద్ధికి తగిన సహాయం అందిస్తానాని,వచ్చే ఎన్నికల్లో ఈ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించి జనసేన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. అనంతరం ఈరోజు జరిగిన కార్యక్రమాల్లో వేరువేరు ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి బొలిశెట్టి శ్రీనివాస్ పదివేలు చొప్పున రెండు కుటుంబాలకు బొలిశెట్టి శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్,కడియద్ద, తాడేపల్లి గూడెం నియోజకవర్గం జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

"బీసీలకు రక్షణ టిడిపితోనే సాధ్యం" :చింతమనేని

పెదవేగి,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో బీసీలకు అత్యధిక ప్రాధాన్యతను కల్పించి వారికి అన్ని విధాలా అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, వైసిపి పాలనలో బిసిలు మోసపోవటమే కాకుండా, దాడులకు సైతం గురయ్యారని, మళ్ళీ బీసీలకు అభ్యున్నతి, రక్షణ రావాలి అంటే టిడిపి జనసేన కూటమి అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, దెందులూరుమాజీఎమ్మెల్యే చింతమ నేని ప్రభాకర్ అన్నారు.దెందులూరు నియోజక వర్గం నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమించబడిన కొప్పాక వెంకటేశ్వరావు,కొక్కిరిపాటి సురేష్ శనివారం ఉదయం దుగ్గిరాలలోని నియోజక వర్గ కార్యాలయంలో చింతమనేని ప్రభాకర్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా చింతమనేని ప్రభాకర్ వారికి నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు.నాయిబ్రాహ్మణ సంక్షేమం కోసం టిడిపి పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమా లు అమలు చేసి వారికి అండగా నిలిచామని, నూతనంగా నియామకం పొందిన నాయకులు నాయి బ్రాహ్మణ సాధికారత కోసం, నియోజక వర్గంలో పార్టీని బలోపేతంచేయడంకోసం మరింత కృషి చేయాలనిచింతమనేనిప్రభాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ కన్వీనర్ వైద్యం శాంతారామ్,ఏలూరు జిల్లా కన్వీనర్ కొప్పెర్ల నాగరాజు, ఏలూరు పార్లమెంటు సభ్యులు దావీదు,అన్నవరపు రామకృష్ణ, దొండపాటి సునీల్ సహా పలువురు నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఎంఈవో రామకృష్ణకు అభినందన వెల్లువ

పెంటపాడు,మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ అధికారుల (ఎంఈవో) సంఘం రాష్ట్ర కన్వీనర్ గా పెంటపాడు ఎంఈవో-2టి.వి.రామకృష్ణ ఎన్నిక య్యారు. ఈవిషయాన్ని ఆయన శనివారం వెల్లడించారు. ఈసందర్భంగా రామకృష్ణను ఉపాధ్యాయులు కుదుళ్ల నారాయణరావు, ఇలపర్తి రామారావుపలువురుఉపాధ్యాయులు అభినందన లు తెలిపారు. ఉపాధ్యాయుడిగా,ఉపాధ్యాయ సంఘనేతగా రామకృష్ణ అందించిన సేవలను నారాయణరావు కొనియాడారు.

యలమంచిలిలో భారీ అగ్ని ప్రమాదం

యలమంచిలి,మేజర్‌న్యూస్: యలమంచిలిలో భారీఅగ్ని ప్రమాదం జరిగింది. శనివారం రాత్రిఈ ఘటన చోటుచేసుకుంది.కొబ్బరికాయ కొట్టు గురై పూర్తిగా దగ్ధమైంది సుమారు రూ.50లక్షలనష్టంజరిగింది. మూడు అగ్నిమాపక వాహనాలు వచ్చాయి. మంటలను అదుపు చేస్తున్నారు.

సిద్ధం సభకు భారీగా వైసీపీ శ్రేణులు

పెంటపాడు,మేజర్‌న్యూస్: పెంటపాడు మండలం నుంచి దెందులూరులో శనివారం జరగనున్న సిద్ధం సభకు భారీ ఎత్తున వైసీపీ శ్రేణులు తరలివెళ్ళాయి. పెంటపాడు మండలం నుంచి సుమారు 45 బస్సుల్లో బయలుదేరారు. దాదాపు 108 ఎకరాల్లో సిద్ధం బహిరంగ సభను చూసి ప్రతిపక్షాలకు నిద్ర పట్టడం లేదని ఎంపిటీసీ రెడ్డి సూరిబాబు అన్నారు. కైకాల శ్రీనివాస్, టి సూర్య కళ,జిసాంబయ్య, పృథ్వీరెడ్డి,నల్లమిలి అంజిరెడ్డి, డిబాబి, ప్రేమ్ కుమార్, హరికృష్ణ, ఈశ్వరరావు పలువురు పాల్గొన్నారు.

జగన్‌కు ఉభయగోదావరి జిల్లాల్లో తిరిగే నైతిక హక్కు లేదు - ఎమ్మెల్యే నిమ్మల

రెండో రోజు 30 కిలోమీటర్లు సాగిన రైతు పోరుబాట పాదయాత్ర

పాలకొల్లు,మేజర్‌న్యూస్:ఉభయగోదావరి జిల్లాలో దాళ్వా పంట అమ్మకంలో రైతుల నుంచి జగన్ ప్రభుత్వం దోపిడీ చేసిన 5 వేల కోట్ల రూపాయలను తిరిగి చెల్లించాలని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు డిమాండ్ చేశారు.చెల్లించక పోతే ఉభయ గోదావరి జిల్లాలో జగన్ కు తిరిగే నైతిక హక్కు లేదన్నారు.ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు చేపట్టిన రైతు పోరు బాట పాదయాత్ర రెండో రోజు శనివారం పోడూరు మండలం మట్టపర్రు గ్రామం నుంచి ప్రారంభమై పెనుమదం, రావిపాడు, నేరేడుమిల్లి, మేడపాడు, ఆర్య పేట మీదుగా రాత్రికి యలమంచిలి చేరుకుంది. ఎమ్మెల్యే అక్కడే బస చేశారు.25కిలోమీటర్లు పొడవునా సాగిన పాదయాత్రలో పెద్ద సంఖ్యలో రైతులతో పాటు టిడిపి జనసేన శ్రేణులు పాల్గొన్నారు. దారి మధ్యలో వరి ఆకుమడిలో రైతులు ఆగుతీత పనులు చేస్తుండగా ఎమ్మెల్యే రామానాయుడు ఆకుమడులోకి దిగి రైతులతో మమేకమై పనిచేశారు. పాదయాత్రకురైతులుసంఘీభావం తెలపడంతో అనూహ్య స్పందన కనిపించింది.ఈసందర్భంగాఎమ్మెల్యే రామా నాయుడు మాట్లాడుతూటిడిపి జనసేన కూటమికి ఓటు వేసి గెలిపించాలని రైతు బిడ్డగా కోరుతున్నానన్నారు.

టిడిపి జనసేన ప్రభుత్వ ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలుమెరుగుపడతాయన్నారు. జగన్ ప్రభుత్వంలో ఆక్వాకు విద్యుత్ సబ్సిడీ ఎత్తివేయడంతో ఆరంగం సర్వనాశనమై రైతులు అప్పులు ఊబిలో కూరుకు పోయారని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, పెన్మత్స రమభద్రారజు, దాసరి రత్నరాజు, బోనం నాని, ఆరిమిల్లి రామ శ్రీనివాస్ , పెద్దిరజు, పెచేట్టి బాబు, జీవి, దొమ్మేటి శ్రీను, దేవరపు దొరబాబు, కేత హరికృష్ణ, కడలి ఆంజనేయులు, పాలా నాగ లక్ష్మీ, విప్పార్తి శారద,తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలో చిన్నారులకు బహుమతులు

కైకలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిద్య మండలి వారి ఆధ్వర్యంలో కైకలూరు మార్కెట్ యార్డ్ లొ రైతు కల్యాణ మండపం నందు ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన, చిత్రలేఖనం మరియు వ్యాసరచన పోటీలలో ప్రధమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు సాధించిన వెలమపేట ఎంపీ యుపిఎస్ స్కూల్ విద్యార్థులు..విద్యార్థిని, ఎస్.దిలార్ధన్, జి రేష్మ, సిహెచ్.పావని, వీరికి జీవ వైవిద్య మండలి చైర్మన్, కైకలూరు గ్రామ సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కుమార్ వీరి చేతులు మీదుగా బహుమతులు ప్రదానం చేశారు .పాఠశాల ప్రధానోపాధ్యాయులు దానం ప్రసాదు, ఉపాధ్యాయులు విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమం లొ జడ్పీటీసీ సభ్యులు కురేళ్ళ బేబీ, స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎల్.వరలక్ష్మి,శాస్త్రవేత్తలు రజునా సుల్తానా, రాజు సింగం, వార్డ్ సభ్యులు ఎండీ గాలిబ్ బాబు,మండల కో-ఆర్డినేటర్ యేసుపాదం,వెలుగు కళ్యాణి, పంచాయతీ సానిటరీ ఇనెస్పెక్టర్ పి.శ్యామలరావు,ఫారెస్ట్ సిబ్బంది, వివిధ గ్రామాల బి ఎం సి సభ్యులు, ఉపాధ్యాయులు, వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు

జగన్ సిద్ధం సభకు భారీగా తరలి వెళ్లిన జనం

ఏలూరు,మేజర్‌న్యూస్:ఏలూరు స్థానిక 43వ డివిజన్ కొత్తపేట ఏ.కే.జీ సెంటర్ నుండి సిద్ధం బహిరంగ సభకు మద్దతుగా కార్పొరేటర్ జనపరెడ్డి కనక శ్రీ రాజేశ్వరి కృష్ణ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మంచెం మై బాబు ఆధ్వర్యంలో జెండా ఊపి బస్ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జనపరెడ్డి కృష్ణ, ఎస్.కె రిజ్వాన్, సన్నీ రాయుడు, కోలా భాస్కరరావు, పితాని గంగాధర్ రావు,వెల్లంకి రాజు,గొంతిన రామకృష్ణ, భావిశెట్టి కేశవ, నక్క నాగేశ్వరావు,సంబంగి కిరణ్,సృజన కుమార్, శ్రీధర్,శేఖర్,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

లంక భూములపై హక్కులు కల్పించిన సీఎం జగన్

ఎమ్మెల్యే ముదురూరి ప్రసాదరాజు

నరసాపురం,మేజర్‌న్యూస్ :గోదావరి తీరం ఉన్న లంక భూములు పై రైతులకు హక్కు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు మండలంలోని రాజుల లంక పంచాయతీకి సంబంధించిన 86 ఎకరాలు లంక భూములను సి- నమూనా భూములుగా రెన్యువల్ చేసిన పట్టాలను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు క్యాంప్ కార్యాలయం వద్ద శనివారం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు 69 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తీర ప్రాంతంలో డి -నమూనా పట్టా భూములు సి -నమూనా పట్టా భూములు పూర్వం నుండి అనుభవిస్తున్న వారికి ప్రభుత్వ పట్టా భూములు గానే ఉన్నాయని అన్నారు.వారికి వారసత్వముగా ఇవ్వడానికి కానీ బ్యాంకులో రుణములు పొందడానికిగాని అమ్ముకోవటానికి గానీవీలులేకుండా ఇబ్బందులు ఎదుర్కొవడ జరుగుతుందని ఆయన అన్నారు. సుదీర్ఘకాలం నుండి ఈనంభూములు,పట్టాభూములు,ఆసైడ్‌భూములు,రైతులకు అనుభవించ డానికి తప్ప ఏ హక్కు ఉండేది కాదని ఆయన అన్నారు.

మొదటిసారిగా ప్రభుత్వ భూములను జిరాయితీ భూములుగా చేసి న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. దర్భరేవు కంపెనీ భూములు ,కాళీపట్నంలో ఈనం భూములు ,అలాగే ఎల్బీ చెర్ల ,ముత్యాలపల్లి, పేరుపాలెం ,వేములదీవి, పీఎం లంక, తీర ప్రాంతంలో ఉన్న డి ,నమోనా పట్టా భూములను 20 సంవత్సరాలుగా సాగు చేస్తున్న వారికి జిరాయితీ భూములుగా చేసి పూర్తి హక్కును కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు.గోదావరి తీర ప్రాంతంలో ఉన్న పెదలంక, ఎలమంచిలి ,వైవి లంకలో పూర్వం నుండి సి -నమూనా భూములుగా రెన్యువల్ చేసి ఇవ్వటం జరుగుతుందని ఆయన అన్నారు.

ప్రతి సంవత్సరము రెన్యువల్ చేయించుకోవటం వరద సమయము అయిపోయిన తర్వాత సాగు చేసుకోవటం ఆనవాయితీగా వస్తుందని ఆయన అన్నారు.ఈ భూములు కొంత కాలంగా రెన్యువల్ చేసుకో పోవడం వలన భూములకు హక్కుదారులుగా చేసి డి- నమోన పట్టాలుగా ఇవ్వాలని ప్రభుత్వంను రైతులు కోరడం జరిగిందని ఆయన అన్నారు. మన ప్రాంతం మడ అడవులుగా రికార్డుల్లో ఉండటం వలన టెక్నికల్ గా ఇబ్బందులు ఉన్నాయని ఆయన అన్నారు. పెదలంక లో గోదావరి తీర ప్రాంతంలో ఉన్న సి-నమూనా భూములను రొయ్యలు చెరువులుగా, పంట భూమిగాసాగు చేసుకునే వారికి 86, ఎకరాలును రెన్యువల్ చేసి 69 మంది కి పట్టాలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో సముద్ర తీర ప్రాంతంలో ఉన్న 20,వేల ఎకరాలు డి-నమూనా భూములను జిరాయితీ భూములుగా చేసి పూర్తి హక్కుదారులుగా చేసే కార్యక్రమం జరుగుతుందని ఆయన అన్నారు. ఇలా చేయడం వలన 25 వేల మంది లబ్ది పొందుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో నరసాపురం తాసిల్దార్ సయ్యద్ మౌలానాపాజిల్ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, ఎంపీపీమైల బత్తుల సోని, పిడి రాజు, ముదునూరి మార్రజు, అయినంపూడి బాపిరాజు, సీతారామరాజుఆర్ ఐ కడలి యశోద విఆర్ఓ కలకంశెట్టి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజనిర్మాణానికి అందరూ కృషి చేయాలి

ముదినేపల్లి,మేజర్‌న్యూస్ : ఎయిడ్స్ రహిత సమాజనిర్మాణానికి అందరూ కృషి చేయాలని గురజ పిహెచ్సి వైద్యురాలు స్వాతి అన్నారు. మండలంలోని పెనుమల్లి గ్రామంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం సహకారంతో ఆరోగ్యశిబిరం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి అంటువ్యాధి కాదు , హెచ్ఐవి సోకినవారు ఎఆర్టి మందులు వాడుకోవాలన్నారు. హెచ్ఐవి లక్షణాలు అనేవి అన్ని వ్యాధుల్లో కనిపించే లక్షణాలుంటాయన్నారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవడం వల్ల ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవచ్చు అన్నారు. సూపర్వైజర్ రాకేష్ మాట్లాడుతూ వ్యాధి సోకిన వారిని చులకనగా , హేళన చేస్తే మూడు నెలలు లేదా రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగం వెంకటేశ్వరరావు , వీఆర్వో హనుమంతరావు , కార్యదర్శి శ్రీనివాసరావు , ఎఎన్ఎం కెవి పద్మావతి , ఎంసిహెచ్పి కె కీర్తి , సిఎల్ డబ్ల్యూ జె.చంద్రావతి,సిహెచ్ నాగలక్ష్మి ,ఆశావర్కర్లు,వాలంటీర్లు , గ్రామస్తులు పాల్గొన్నారు.

39వ వార్డులో బాబు షూరిటీ కార్యక్రమం

నరసాపురం,మేజర్‌న్యూస్: నర్సాపురం పట్టణం 39వ బూత్‌లో టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు ఆదేశాలమేరకు 39వ బూత్ కన్వీనర్ పట్టా మోహన్ బాబు షూరిటీ - భవిష్యతుకు గ్యారంటీ కార్యక్రమం ఇంటింటికీ తిరిగి నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ నారాచంద్రబాబునాయుడు ఇచ్చిన హమీలను సంవత్సరానికీ 3 గ్యాస్ సిలిండర్లు ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి జిల్లాలో మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు సంవత్సరానికీ 20వేలు ఇంట్లో 18సంవత్సరాలు నిండినా ప్రతి మహిళకు సంవత్సరానికీ18 వేలు ఇంట్లో చదువుకునే ప్రతి విద్యార్థికి సంవత్సరానికీ 15 వేలు డిగ్రీ చదువుకుని ఉద్యోగం లెని వారికి యువగళం నిధికింద సంవత్సరానికీ 36 వేలు ప్రతి ఇంటికి తిరిగి స్థానీకులకు వివరించారు. తెలుగుదేశం జనసేన పార్టీలు అధికారం లోకి వచ్చిన వెంటనే అందెల చేస్తామని నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు అన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర అగ్నికుల క్షత్రియు సాదికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ క్లస్టర్,31వ వర్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ) యూనిట్ ఇంఛార్జ్ మావురి ఆనంద్ కుమార్ యూనిట్ ఇంఛార్జ్ షేక్ హుస్సేన్ నాగిడి రాంబాబు మరియు స్థానిక తెలుగుదేశం జనసేన పార్టీలా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

9ఏళ్లుగా కాలినడకన శ్రీవారిని దర్శించుకుంటున్న ఏలూరుపాడు గ్రామస్తులు

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల చిన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం ఉదయం ఏలూరుపాడు గ్రామానికి చెందిన శివకేశవ హిందూ ధర్మ ప్రచారం ఆధ్వర్యంలో 300 మంది భక్తులు కాలి నడకన గ్రామానికి చేరుకున్నారు. అనంతరం వారు మెట్లు మార్గము ద్వారా స్వామివారి దర్శనార్థం విచ్చేసి స్వామి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి స్వామివారి దర్శనం నిమిత్తం కాలినడకన వచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శనం దర్శించి పూజలు నిర్వహించుకుంటామని వారు తెలిపారు.

రామకోటయ్యకు వైసీపీ,టీడీపీ ప్రముఖ నేతల మద్దతు

ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్ : నూజివీడు నియోజకవర్గ శాసనసభ స్థానం నుండి త్వరలో జరగబోవు ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధమవుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిన్నం రామకోటయ్యకు మద్దతుగా శనివారం మండల పరిధిలో పలు గ్రామాల టీడీపీ, వైసీపీ నాయకులు మద్దతు ప్రకటించారు. మండల పరిధి 8 గ్రామాలలో నాయకుల నివాసాలకు రామకోటయ్య వెళ్లి వారికి శాలువా కప్పి, సాదరంగా ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రామకోటయ్య విజయానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండుబోయిన నాగమల్లేశ్వరరావు, సంధిపాము నాని తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల పాటు గేట్ ప్రవేశ పరీక్ష

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వ సాంకేతిక విద్యా సంస్థలైన ఐఐటి, ఎన్ఐటి లలో పిజి ప్రవేశాలకుగాను దేశ వ్యాప్తంగా నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష శనివారం ప్రారంభమయింది. రెండు రోజుల పాటు జరిగే ఈ పరీక్ష కోసం పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా రెండు సెంటర్లను ఏర్పాటు చేయగా తాడేపల్లిగూడెం శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలోని పరీక్షా కేంద్రంలో శనివారం ఉదయం, సాయంత్రం మొత్తం రెండు షిఫ్ట్ లలో పరీక్ష నిర్వహించగా ఉదయం 138 మందికి గాను 103 మంది, సాయంత్రం 230 మందికి గాను 215 మంది పరీక్షకు హాజరు అయినట్లు కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకర్ రావు తెలిపారు. పరీక్షా కేంద్రం కో ఆర్డినేటర్ నటరాజ్, సిస్టమ్స్ అడ్మిన్ కొల్లా సురేష్ మరియు ఐఐటి, ఖరగ్ పూర్ నుండి వచ్చిన పరిశీలకులు పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు.

భగవాన్ బుద్ధ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

పెనుమంట్ర,మేజర్‌న్యూస్ : పొలమూరు అంబేద్కర్ నగర్ కు చెందిన కనపాల మేరీ గత కొంతకాలం నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతు న్నారని తెలిసి వైద్య ఖర్చులు నిమిత్తం భగవాన్ బుద్ధ సేవా సమితి ఆధ్వర్యంలో 5,000 ఆర్థిక సహకారం సేవా సమితి వ్యవస్థాపకుడు తడిపర్తి సంపత్ రావు అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అంబేద్కర్, బౌద్ధవాదులుకొత్త పల్లి వెంకటేశ్వరరావు, దిద్దే చంద్రశేఖర్, ఖండవల్లి వర్మ, బన్ను తదితరులు పాల్గొన్నారు.

పొగ మంచులో వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి

ఏలూరు, మేజర్‌న్యూస్: పొగమ ంచులో ప్రయాణించేటప్పుడు వాహ నాన్ని వేగం తగ్గించి, హెడ్ లైట్స్ ను తక్కువ కాంతి వచ్చేమోడ్లో ఉంచడం ,వాహనాల మధ్య సురక్షిత దూరం ఉండేవిధముగా చూసుకోవడం ద్వారా ప్రమాదా లను నివారించవచ్చని అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ వై. సురేష్ బాబు అన్నారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉప రవాణా కమిషనర్ శాంతకుమారి వారీ అధ్వర్యంలశనివారం ఏలూరు పాతబస్టాండు వద్ద మ్యాక్సీ క్యాబ్ యూనియన్ డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహనా కార్యక్రమము జరిగింది.అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ వై. సురేష్ బాబు మాట్లాడుతు రాత్రి మరియు వర్షం కురిసే సమయాల్లో వాహనాలు నడిపేటప్పుడు మరింత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించిన వాడే ప్రమాదాలను అరికట్టగలమన్నారు.కార్యక్రమములో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ వై. సురేష్ బాబు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల్లో పెరుగుతున్న వ్యక్తిగత కక్షలు

ఉద్యోగాలు సృష్టించడం కాంగ్రెస్‌కే సాధ్యం

కాంగ్రెస్ నేతలు జెట్టి గురునాధరావు,రాజనాల రామ్మోహనరావు

బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ : షర్మిల ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాథరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావులు అన్నారు. బుట్టాయిగూడెం లోని డిసిసిబి కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా విచ్చేసిన గురునాథరావు, రామ్మో హనరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉన్నారని తెలియజేశారు. ప్రస్తుతం నిత్యావసర ధరలు గ్యాస్ ధరలు పెట్రోల్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు అధ్వాసంగా ఉన్నాయని పట్టించుకునే వారు లేరని మండిపడ్డారు. కొన్ని రాజకీయ పార్టీలు ప్రజల్లో విభేదాలు సృష్టించి ఓట్లు చీల్చుతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ఐటీడీఏ దేవాలయం అని పేదల అభివృద్ధికి ఐటిడిఏకి వచ్చే నిధులు దారి మళ్లుతున్నాయని ఆరోపించారు. చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక కూలి పనులకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు.అనంతరం వివిధ పార్టీల నుండి వచ్చిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ ముప్పిడి శ్రీనివాస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హీరా అఖిల్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రాజరత్నం ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు పైదా పోతురాజు బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు మద్దిపాటి శ్రీనివాస్ జీలుగుమిల్లి కొయ్యలగూడెం కుకునూరు మండల అధ్యక్షులు జె.బాజీ గుజ్జు రాజు పోలవరం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పైదా మురళీకృష్ణ పార్టీ జిల్లా నాయకులు కంగాల రాము కుంజ నాగరాజు జానకమ్మ కట్టా శ్రీరాములు తదితరులు ఉన్నారు.

బిజెపి తరఫున జబర్దస్త్, సినీ గాయకుల బృందం ప్రచారం

- తపన చౌదరిని గెలిపిస్తే అభివృద్ధి తథ్యం: అనంత శ్రీరామ్

కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్: జబర్దస్త్ టీమ్,సినీ గాయకులతో కూడిన బృందం కొయ్యలగూడెం మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించి సందడి చేసింది. శనివారం కొయ్యలగూడెం మండలం కన్నాపురం, పొంగుటూరు, కొయ్యలగూడెం, బయన్నగూడెం గ్రామాలలో మోడీ నేతృత్వంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి, గత 16 సంవత్సరాలుగా తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి సీతారామాంజనేయ చౌదరి చేస్తున్న సేవలను వివరిస్తూ జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం ప్రచారాన్ని నిర్వహించింది. మొదట కన్నాపురంలోని పంచాయతీ కార్యాలయ సెంటర్లో జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోదిని, ఇమ్మాన్యుయేల్ హాస్య భరిత ప్రదర్శనలు ద్వారా సినీ గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య లు సినీ పాటలు ద్వారా స్థానిక ప్రజలను అలరించారు. జిల్లా వ్యాప్తంగా తపన ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు సొంత నిధులతో నిర్వహిస్తున్న గారపాటి చౌదరినీ వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు సభ్యునిగా ఎన్నుకున్నట్లయితే అభివృద్ధి చేసి చూపెడతారని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మరోసారి రావడం ఖాయమని,మన ప్రాంతం నుంచి కూడా బిజెపి అభ్యర్థి ఎంపిగా ఉంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు.

పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వీక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, ఎస్ టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొడియం శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా సత్యనారాయణ, పోలవరం నియోజకవర్గ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ,ఎస్ టీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు వంకా కాంచనమాల తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు : డిఆర్‌ఓ

భీమవరం, మేజర్‌న్యూస్:ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేద్దాం,9 వ తేదీన జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం విజయవంతం చెయ్యాలని సంబంధిత అధికారులకు ఇంఛార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి ఆదేశించారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టరేట్ జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబరులో ఫిబ్రవరి 09 వ తేదీ శుక్రవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సంబంధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో అనారోగ్యానికి కారణమయ్యే నులి పురుగుల నివారణలో భాగంగా ఒకటి నుండి 19 ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలు జిల్లాలో 3,25,385 మంది గుర్తించడం జరిగిందని, వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి, ప్రతి ఒక్కరు వేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి పిల్లలు 51,649 మంది, ఒకటవ తరగతి నుండి పదవతరగతి వరకు 2,35,711 మంది, ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ మొదటి సంవత్సరం వరకు 38,025 మంది మొత్తం 3,25,385 మందికి ఫిబ్రవరి 09 వ తేదీన జరిగే జాతీయ నులిపురుగుల కార్యక్రమం రోజున ఆల్బెండజోల్ మాత్రలను నూటికి నూరుశాతం అందించాలన్నారు. ఏ కారణం చేతనైనా దూర ప్రాంతాలకు వెళ్ళిన వారు ఎవరైనా ఉన్నట్టయితే అటువంటి వారిని గుర్తించి ఫిబ్రవరి 16వ తేదీన మాత్రలను అందించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలు, కళాశాలు, వివిధ వసతి గృహాల విద్యార్థులకు పంపిణీ చేసి నోటి ద్వారా మాత్రలు తీసుకునే కార్యక్రమం చేపట్టాలన్నారు. కడుపులో నులి పురుగులు వృద్ధి చెందితే పిల్లలు అనారోగ్యానికి గురవుతారని, అపరిశుభ్రత చేతుల ద్వారా ఆహారం తీసుకుంటే లార్వా చర్మం లోపలికి చొచ్చుకుపోవడం వల్ల అనారోగ్యానికి గురవుతారని, ఆహారం తీసుకునే సందర్భాల్లో ఖచ్చితంగా విద్యార్థులు శుభ్రతను తప్పక పాటించాలన్నారు. నులి పురుగులు ఉన్న పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, బలహీతన, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని ఆయన పేర్కొన్నారు. అల్బెండో జోల్ మాత్రలతో వీటికి చెక్ పెట్టి ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలని జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణరెడ్డిఅన్నారు.చివరిగా జాతీయ నులిపురుగుల నిర్మూలన సమాచారం తెలిపేగోడప్రతినిఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు డియంహెచ్వో డా.బి భాను నాయక్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి బి గణపతి రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె. శోభారాణి, జిల్లా ట్రైబల్ అధికారి డి పుష్పరాణి, డిప్యూటీ డిఎంహెచ్వో వాకపల్లి ప్రసాదు, రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమ జిల్లా కోఆర్డినేటరు డా. సి హెచ్ భావన, విద్యాశాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ, ఇంటర్మీడియట్ బోర్డు డిఐఇవో నరసింహమూర్తి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటరు వియస్ఆర్ కె కుమారి, ఐసిడిఎస్ ఏవో సి హెచ్ సుజాత లక్ష్మి, డా.పద్మ, డిపివో పి సురేష్, 104 డిసి విలియమ్ చంద్, జిల్లా కోఆర్డినేటరు యన్ డిడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు రాకపోతే పెన్షన్ కట్

జాబ్ కాలండర్ ఎక్కడ? టిడిపి ఇన్చార్జ్ వలవల బాబ్జి

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవు తున్న వేళ అరకొర ఉద్యోగాలతో డీఎస్సీని ప్రకటించడం వైసీపీ ప్రభుత్వ వైఫల్యమైనని తాడేపల్లిగూడెం టిడిపి ఇన్చార్జ్ వలవల బాబ్జి పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలోశనివారం పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ గంజాయి పట్టుబడ్డ దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లో ఉంటున్నాయన్నారు. 20 రోజుల్లో పోయే ప్రభుత్వానికి సిద్ధమంటూ సభలు నిర్వహించడం విడ్డూరమన్నారు. పాఠశాలలో కాలేజీలో ఎక్కడ చూసినా గంజాయి వాసన వస్తుంది విద్యార్థులతో ఈ ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. సిద్ధం సిద్ధం సభకు రాకపోతే పెన్షన్ కట్ చేస్తామని సంక్షేమ పథకాలు రాకుండా చేస్తామంటూ భయభ్రాంతులకు గురిచేసి జనాలను సమీకరిస్తు న్నారంటు ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు చేశారు. ఓటమి భయంతోనే వైసీపీ ఇన్చార్జిని మారుస్తుందని, ప్రభుత్వాన్ని సాగ నింపే రోజులు దగ్గర పడ్డాయి అన్నారు. పత్రికా సమావేశంలో పెద్ద తాడేపల్లి గ్రామ సర్పంచ్ పోతుల అన్నవరం, ఇలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, సబ్మివిసు కృష్ణమోహన్, చెప్పుల వాసు, పాతూరి రాంప్రసాద్ చౌదరి, ముప్పిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో ఏ.వెంకటరమణ బాధ్యతల స్వీకారం

పెదవేగి, మేజర్ న్యూస్:పెదవేగి మండలం నూతన ఎంపీడీవోగా ఏవెంకటరమణ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఇప్పటివరకు ఎంపీడీవోగా ఉన్న జి.రాజ్ మనోజ్ తూర్పుగోదావరి జిల్లా బదిలీ కావడంతో ఆయన స్థానంలో కృష్ణాజిల్లా గుడివాడ రూరల్ మండలం ఎంపీడీవోగా పనిచేస్తున్న ఏ వెంకటరమణ నియమితులయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోకు ఎంపీడీవో కార్యాల ఏవో జాన్సన్, సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలి

పెనుగొండ,మేజర్‌న్యూస్ : నడిపూడి గ్రామంలొ ఏర్పాటు చేసిన మాలమహానాడు సమావేశంనకు మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు సరెళ్ల శ్రీనివాస్(నల్లి రాజేష్ అన్నటిమ్)ముఖ్య అతిధిగా పాల్గొ న్నార